క్లుప్తంగా

6 నుంచి క్రికెట్ పోటీలు

బోథ్: మండలంలోని సాకెర గ్రామంలో 6నుంచి తాలుకాస్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రూ. 1100 ఎంట్రీ ఫీజుతో జట్టు పేరు నమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 73374 16326, 99895 67504 సంప్రదించాలన్నారు.

సీఎస్‌సీ ప్రారంభం

బోథ్: మండలంలోని మర్లపెల్లి గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు కస్టమర్ సర్వీస్ సెంటర్‌ను బుధవారం సర్పంచ్ దేవేందర్ ప్రారంభించారు. చుట్టుపక్కన గ్రామాల ప్రజలు బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోవచ్చని బ్యాంకు మేనేజర్ ప్రహ్లాద్ అన్నారు. కార్యక్రమంలో సీఎస్‌పీ లక్ష్మి, గంగామణి, గంగాధర్, సాగర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆత్రం సుధాకర్ మృతి తీరని లోటు



కుటుంబసభ్యులను ఓదారుస్తున్న ఎమ్మెల్యే

ఉట్నూర్‌రూరల్: మండలంలోని లక్కారం గ్రామానికి చెందిన సీతాగోంది ఆత్రం సుధాకర్ మృతి తీరని లోటని జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ అన్నారు. మంగళవారం గుండెపోటుతో మృతి చెందగా.. బుధవారం అంత్యక్రియ నిర్వహించారు. ఎమ్మెల్యే రేఖానాయక్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెడ్మ భొజ్జు పటేల్ హాజరై నివాళులర్పించారు. పట్టణ ప్రజలు దుకాణ సముదాయాలు బంద్ పాటించారు. ఎంపీపీ జైవంత్‌రావు మాజీ సర్పంచ్ తిరుపతి, సలీమొద్దిన్, బాలాజీ, శ్రీకాంత్, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

న్యాయం జరిగే వరకు పోరాడుతాం

తలమడుగు: ద్వితీయ శ్రేణి భాషా పండితులకు న్యాయం జరిగే వరకు పోరాడుతామని హిందీ భాష సేవా సమితి జిల్లా అధ్యక్షుడు సుకుమార్ పెట్కులే అన్నారు. మండలంలోని సాయిలింగిలో ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న హిందీ పండిత్ ఆర్.సాంబన్న, తెలుగు పండిత్ లింబన్నలు బుధవారం నుంచి 9, 10 తరగతులను బోధించబోమని ప్రధానోపాధ్యాయుడు గంగయ్యకు వినతిపత్రం అందజేశారు. తమకు వస్తున్న రూ.150 ప్రత్యేక అలవెన్స్ కూడా తీసుకోబోమని, గ్రేడ్ వన్ స్కేలు వచ్చేంత వరకు, సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ నెరవేర్చే వరకు సహాయ నిరాకరణ ఉద్యమంలో పాల్గొంటామని స్పష్టం చేశారు.

'పింఛన్లు రావడం లేదు'

బోథ్: రెండు నెలలుగా పింఛన్లు రావడం లేదని నియోజకవర్గ సెక్రటరీ షేక్ నాజర్ అహ్మద్ అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. పార్టీ పేరును బీఆర్ఎస్ మార్చారే తప్పా ప్రజల కష్టాలను పట్టించుకోవడం లేదన్నారు. రెండు నెలలుగా పింఛన్లు అందక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, పట్టణ అధ్యక్షుడు సల్ల రవి పాల్గొన్నారు.

బలోపేతానికి కృషి చేయాలి



మాట్లాడుతున్న మేనేజర్ గంగన్న

బోథ్: గ్రామీణ ప్రాంతాల్లోని పేద మహిళల అభివృద్ధి కోసం ఐకేపీ సీసీలు సంఘాల అభివృద్ధికి కృషి చేయాలని డీఆర్‌డీఏ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ బిట్ల గంగన్న అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఐకేపీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. బ్యాంకు లింకేజీ లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. పనిచేయని వీవోఏలను తొలగించాలని సంస్థాగత నిర్మాణ డీపీఎం హేమలత అన్నారు. కార్యక్రమంలో మానవ వనరుల అభివృద్ధి ఏపీఎం తమలవార్ శ్రీనివాస్, ఏపీఎం మాధవ, సీసీలు గంగాధర్, సంజీవ్, లక్ష్మయ్య, గంగాధర్, మౌనిక, శకుంతల, తదితరులు పాల్గొన్నారు.

కుష్ఠు నివారణ దినోత్సవం



ప్రతిజ్ఞ చేస్తున్న సిబ్బంది

బోథ్: మండలంలోని చింతల్‌బోరి గ్రామ పంచాయతీలో కుష్ఠు నివారణ దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. సర్పంచ్ రుక్మిణిబాయి, ఆశకార్యకర్తలు, నాయకులు కుష్ఠు అరికట్టాలని ప్రతిజ్ఞ చేశారు. కుష్ఠు వ్యాధిని నివారించేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సోమనాథ్, బీఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు సత్యనారాయణ, బాబు, మారుతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

వైద్యానికి భరోసా!

- ఆయుష్మాన్ భారత్ పథకంతో పేదలకు మేలు
- మండలంలో 28,856 మందికి లబ్ధి
- ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేస్తున్న వైద్యసిబ్బంది



అంకోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

ఆదిలాబాద్‌రూరల్: ఆరోగ్యశ్రీ పథకం మాదిరిగానే కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ పథకాన్ని అమలు చేస్తోంది. ఇన్నాళ్లు రాష్ట్రంలో ఈ పథకాన్ని అమలు చేయలేదు. ఇటీవలే దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అర్హులైన వారికి వైద్యం అందేలా చర్యలు చేపట్టింది. దారిద్ర రేఖకు దిగువన ఉన్న వారికి దేశ వ్యాప్తంగా ఎక్కడకు వెళ్లినా.. వైద్య సేవలు అందేలా వారి వివరాలు పొందుపరుస్తున్నారు. మండలంలో 28,856 మందిని అర్హులుగా గుర్తించారు.

వివరాలు పొందుపరుస్తూ..

ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా దేశంలో ఎక్కడైనా రూ. 5 లక్షల వరకు ఉచిత వైద్యం పొందవచ్చు. ఈమేరకు లబ్ధిదారుల జాబితాను రూపొందించి ఈకేవైసీ చేయాలని ఆదేశించారు. ఇప్పటికే మండలంలోని భీంసరి, రామాయి, రాంపూర్, పొచ్చర, యాపల్‌గూడ గ్రామాల్లో దారిద్ర్యరేఖకు దిగువన 28,856 మంది ఉన్నట్లు గుర్తించారు. మండల వ్యాప్తంగా ఏఎన్ఎంలు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు గ్రామాలు, వార్డులకు వెళ్లి వివరాలు పొందుపరుస్తున్నారు. పీఎం జేఏవై వెబ్‌సైట్‌లో లబ్ధిదారుడి ఆధార్ నంబరు నమోదు చేయగానే వివరాలు వస్తున్నాయి. లబ్ధిదారుడి ఫోన్ నంబర్‌కు ఓటీపీ రాగానే వివరాలు నమోదు చేస్తున్నారు. ఆధార్‌కు ఫోన్ నంబర్ అనుసంధానం లేకపోతే లబ్ధిదారు ఫొటో తీసుకుంటున్నారు. ఇప్పటి వరకు ఆయా గ్రామాల్లో సుమారు 3వేల నుంచి 4వేల మంది వివరాలు ఆన్‌లైన్‌లో పొందుపర్చినట్లు మండల వైద్యాధికారి తెలిపారు. డిసెంబర్ నుంచి ఈకార్యక్రమం మొదలు కాగా.. మరి కొన్ని రోజుల పాటు కొనసాగనుంది.

ప్రయోజనాలివే..

రాష్ట్రంలో ఆయుష్మాన్ భారత్ అమలుతో ఆరోగ్యశ్రీని పీఎంజేఏవైలో విలీనం చేశారు. ఈ పథకం ద్వారా లబ్ధిదారులకు వైద్యసేవలందనున్నాయి. ఆరోగ్యశ్రీ ద్వారా ఇంతకు ముందు రూ. 2 లక్షల వరకు వైద్యఖర్చులు వెచ్చించే వారు. ఆయుష్మాన్ భారత్ రాకతో వైద్య చికిత్సలకు రూ. 5 లక్షల వరకు అవకాశం కల్పించారు.

వివరాలు సేకరిస్తున్నాం

మండలంలో ఆయుష్మాన్ భారత్ పథకం కింద 28,856 మంది అర్హులు ఉన్నారు. వారి వివరాలను సేకరిస్తున్నాం. ఇప్పటికే మండలంలోని భీంసరి, రామాయి, రాంపూర్, పొచ్చర, యాపల్‌గూడ గుర్తింపు పూర్తి కాగా అంకోలి గ్రామంలో కొంత మేర లబ్ధిదారుల వివరాలను సేకరించారు. ఇంకా మిగిలిన వారి వివరాల సేకరణ కొనసాగుతోంది.

– రాహుల్, మండల వైద్యాధికారి

పేదలకు సంక్షేమ పథకాలు అందేలా చూడాలి

- ఎంపీపీ గండ్రత్ రమేశ్



మాట్లాడుతున్న ఎంపీపీ గండ్రత్ రమేశ్

ఆదిలాబాద్‌రూరల్: ఆదిలాబాద్ రూరల్ మండలం ఎంపీడీవో సమావేశ మందిరంలో బుధవారం ఎంపీపీ గండ్రత్ రమేశ్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పథకాలు పేదలకు అందేలా చూడాలన్నారు. అనంతరం అధికారులు ప్రగతినివేదికలు చదివి వినిపించారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పిస్తున్నామని మండల వైద్యాధికారి రాహుల్ అన్నారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి సద్వినియోగం చేసుకునేలా కృషి చేయాలన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో పని చేస్తూ మండలం అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే సహకారంతో ఇప్పటికే రోడ్డు సౌకర్యం లేని గిరిజన గ్రామాలకు బీటీ రోడ్డు సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతామని తెలిపారు. సమావేశంలో కోఆప్షన్ సభ్యుడు ఆరీఫ్, ఇన్‌చార్జి ఎంపీడీవో శంకర్, తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

ఆదిలాబాద్‌టౌన్: చట్టాలపై అవగాహన పెంచుకోవాలని ఏఎస్సై, షీటీం ఇన్‌చార్జి సునీత అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కేజీబీవీ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆడపిల్లలు, మహిళల కోసం అనేక చట్టాలు ఉన్నాయన్నారు. ఎవరైనా ఆకతాయిలు వేధిస్తే 100కు డయల్ చేయాలన్నారు. బాల్య వివాహాలు, సైబర్ క్రైం, మానవ అక్రమ రవాణా, ఫోక్సో చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో టూటౌన్ ఎస్సై ఊశన్న, పోలీసు సిబ్బంది రియాజ్, అశోక్, విద్యార్థులు పాల్గొన్నారు.

అనుమానితులు కనిపిస్తే సమాచారం ఇవ్వండి



పెట్రోలింగ్ నిర్వహిస్తున్న ఎస్సై నాగనాథ్

ఆదిలాబాద్‌రూరల్: గ్రామాల్లో అనుమానితులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలని ఆదిలాబాద్ రూరల్ ఎస్సై నాగనాథ్ అన్నారు. గత కొన్ని రోజులుగా దొంగలు సంచారిస్తున్నట్లు సమాచారం ఉండడంతో రాత్రి వేళల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. బుధవారం మండలంలోని దిమ్మ, పొచ్చర, రాంపూర్, చాందా (టి), జందాపూర్, లాండసాంగ్వి, అర్లి (బి) గ్రామాల్లో ఎస్సై పర్యటించారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

ఇచ్చోడ: భవన నిర్మాణ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రేణికుంట సురేష్ డిమాండ్ చేశారు. బుధవారం ఇచ్చోడ మండల కేంద్రంలోని కార్మికశాఖ కార్యాలయంలో కార్మికశాఖ అధికారి జగదీశ్వర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని తెలిపారు. ప్రమాదాలకు గురైన కార్మికులకు కుటుంబాలకు అందాల్సిన నష్ట పరిహారంలో కార్మికశాఖ జాప్యం చేస్తుందన్నారు. కార్మిక రంగాన్ని మోసం చేస్తే సహించేది లేదన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు కల్లెపెల్లి గంగయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్, గాజంగులు రాజు పాల్గొన్నారు.

ఆదాయ పన్ను స్లాబ్‌రేట్ పెంచడం హర్షణీయం

ఆదిలాబాద్‌టౌన్: కేంద్ర బడ్జెట్‌లో ఆదాయ పన్ను స్లాబ్‌రేట్‌ను రూ.5లక్షల నుంచి రూ.7లక్షలకు పెంచడం హర్షణీయమని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సునీల్ చౌహాన్, వలభోజు గోపికృష్ణలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బెంగుళూరులో జరిగిన జాతీయ సమావేశాల్లో ఆర్థికశాఖ మంత్రి సీతారామన్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. తమ సంఘం ప్రాతినిధ్యం మేరకు పన్ను మినహాయింపును పెంచడం సంతోషంగా ఉందన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపన



పూజలు చేస్తున్న సర్పంచ్, గ్రామస్తులు

జైనథ్: మండలంలోని సాంగ్వి(ఎన్) గ్రామంలో పంచముఖి హనుమాన్ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బుధవారం గ్రామస్తులు డప్పు, వాయిద్యాల మధ్య శోభాయాత్ర నిర్వహించారు. భజనలు చేస్తూ.. పాటలు పాడుతూ.. భక్తి పారవశ్యంలో మునిగిపోయారు.

జైనథ్: మండలంలోని సాంగ్వి(కె) గ్రామంలో నిర్మిస్తున్న రామాలయం గర్భగుడి ద్వారా ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. సర్పంచ్ విఠల్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్, సర్పన్ లింగారెడ్డి, వైస్ ఎంపీపీ సావాపూరే విజయ్ కుమార్, తల్లెల చంద్రయ్య, నిమ్మల రమేష్ రెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా రాములగుట్ట జాతర

తాంసి: తాంసి మండలంలోని పాలోది గ్రామశివారులో గుట్టపై వెలిసిన సీతారామచంద్రుల ఆలయం జాతర బుధవారం వైభవంగా ప్రారంభమైంది. జాతరను పురస్కరించుకొని మొదటిరోజున పండితులు వీరయ్య, సతీష్‌ల ఆధ్వర్యంలో హోమం, ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఐదు రోజుల పాటు వివిధ పూజ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. చివరి రోజున కల్యాణం, రథం ఉరేగింపుతో జాతర ముగుస్తుందని ఆలయ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం



ఇచ్చోడ: క్రికెట్ పోటీలు ప్రారంభిస్తున్న నేరడిగొండ జెడ్పీటీసీ అనిల్‌జాదవ్

నేరడిగొండ: క్రీడల్లో గెలుపోటములు సహజమని జెడ్పీటీసీ అనిల్ జాదవ్ అన్నారు. మండలంలోని బంధంరేగడి గ్రామంలో వారం రోజుల నుంచి జరుగుతున్న క్రికెట్ పోటీల్లో గెలుపొందిన జట్టుకు బుధవారం ట్రోఫీ అందజేశారు. విజేతగా నేరడిగొండ జట్టు, రన్నరప్‌గా బంధంరేగడి జట్టు నిలిచాయి. అనంతరం ఆయన మాట్లాడుతూ.. క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందన్నారు. కార్యక్రమంలో గుడిహత్నూర్ మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు తిరుమల గౌడ్, నేరడిగొండ ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి, సర్పంచ్ పండు, కేంద్రే వెంకట్‌రావు, మండల కన్వీనర్ శివారెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

నైపుణ్యతను పెంపొందించుకోవాలి

ఇచ్చోడ: యువత క్రీడల్లో నైపుణ్యత పెంపొందించుకోవాలని నేరడిగొండ జెడ్పీటీసీ అనిల్‌జాదవ్ అన్నారు. బుధవారం ఇచ్చోడ మండలంలోని సిరిచెల్మలో ఎంపీపీ నిమ్మల ప్రీతంరెడ్డి, ఇచ్చోడ ఉప సర్పంచ్ లోక శిరీష్‌రెడ్డితో కలిసి క్రికెట్ పోటీలు ప్రారంభించారు. కార్యక్రమంలో ఇచ్చోడ ఎంపీటీసీ శివకుమార్‌రెడ్డి, సిరిచెల్మ సర్పంచ్ లక్ష్మి కన్నమయ్య, శాంతపూర్ సర్పంచ్ తిరుమల్‌గౌడ్, నవేగావ్ సర్పంచ్ పాండురంగ్, తదితరులు పాల్గొన్నారు.

ఉట్నూర్‌రూరల్: క్రీడలతో పాటు యువత చదువుపై దృష్టి సారించాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెడ్మ భొజ్జు పటేల్ అన్నారు. బుధవారం మండలంలోని తాండ్ర గ్రామ పరిధిలోని హోల్యాడి గ్రామంలో వాలీబాల్ పోటీలు ప్రారంభించారు. యువత అన్ని రంగాల్లో రాణించాలన్నారు.

పాడి రైతులకు రుణ సదుపాయం కల్పిస్తాం



డెయిరీ వివరాలు తెలుసుకుంటున్న అడ్డి భోజారెడ్డి

బేల: పాడి రైతులకు బ్యాంకు రుణ సదుపాయం కల్పిస్తామని డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో కేజాజి మహరాజ్ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం ఆధ్వర్యంలో పాడి రైతులతో అవగాహన సదస్సు నిర్వహించారు. దీంతో పాటు విజయ పాల డెయిరీని పరిశీలించి, నిర్వహణపై ఆరా తీశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులందరూ పత్తి, సోయా, కంది పంటలకు ప్రత్యామ్నాయంగా పాడి పరిశ్రమ వైపు దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో విజయ డెయిరీ సంచాలకుడు మధుసూదన్, డెయిరీ సంఘం చైర్మన్ తాక్రే మంగేష్, బేల, డోప్టాల సహకార సంఘాల చైర్మన్‌లు బాలచందర్, జితేందర్, సర్పంచ్ ఇంద్రశేఖర్, నాయకులు తాక్రే గంభీర్, సతీష్ పవార్, వైద్య కిషన్, గోడం సునీల్ పాల్గొన్నారు.

పరిహారం ఇప్పించాలని ఆందోళన



ఎమ్మెల్యే జోగు రామన్న దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

బేల: మండల కేంద్రంలోని శివాజీ చౌరస్తాలో బుధవారం విక్రాంత్ కంపెనీ సోయా విత్తనాలు వేసి, నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం ఇప్పించాలని యూత్ కాంగ్రెస్ నాయకులు బాధిత రైతులతో కలిసి ఆందోళనకు దిగారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జోగు రామన్న దిష్టిబొమ్మను దహనం చేశారు. యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి సామ రూపేష్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆదిలాబాద్ జిల్లాలో చాలా మంది రైతులు నష్టపోయారని, రైతులకు పరిహారం ఇప్పిస్తామని కంపెనీ ప్రతినిధులతో ఎమ్మెల్యే జోగు రామన్న సమావేశమైన ఆరు నెలలు గడుస్తున్నా.. ఇప్పించలేదని విమర్శించారు. పరిహారం ఎందుకు ఇప్పించలేదో సమాధానం చెప్పాలన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ నాక్లే రాందాస్, మడావి చంద్రకాంత్, దేవ్‌తాళే విఠల్, ఎండీ అఖిల్, రాజు, తాక్రే రాకేష్, అవినాష్, శ్రీనివాస్ రెడ్డి, దత్తు, రవి, మనోజ్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

వార్డెన్ల కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన సభ్యులు

ఆదిలాబాద్‌టౌన్: తెలంగాణ వసతిగృహ సంక్షేమ వార్డెన్ల కార్యవర్గాన్ని బుధవారం జిల్లా కేంద్రంలోని టీఎన్‌జీఓస్ సంఘ భవనంలో ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా నర్సిములు, కార్యదర్శిగా అమిత్ చౌహాన్, అసోసియేట్ అధ్యక్షుడిగా బి.శ్రీనివాస్, కోశాధికారిగా అనిల్, సహ అధ్యక్షుడిగా రవీందర్, గంగాదేవి, రాధ, సంయుక్త కార్యదర్శులుగా జయ, రోహిని, దేవమ్మ, కార్యనిర్వాహక కార్యదర్శిగా పర్వేజ్, ప్రచార కార్యదర్శిగా శ్యాంసుందర్, కార్యవర్గ సభ్యులుగా రవీందర్, ప్రతిమ, నగేష్, శ్రావణిలను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా టీఎన్‌జీవో జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ వ్యవహరించారు.

జగదాంబ సేవాలాల్ మందిరం కార్యవర్గం..

బోథ్: సొనాలలోని జగదాంబ సేవాలాల్ మందిరం కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గుండెరావ్, ఉపాధ్యక్షుడిగా బాబులాల్, ప్రధాన కార్యదర్శిగా గులాబ్, కార్యదర్శిగా పండిత్, సభ్యులుగా సుదర్శన్, ఉద్ధాం, ప్రదీప్, హరిలాల్, గోపాల్ నాయక్, భీంరావ్, రాంచందర్, రాజు, విఠల్, గోపిచంద్, రవిలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రాథోడ్ భగవాన్ దాస్, జాదవ్ రాంకిషన్, సకారాం, మోహన్, బాబా నాయక్, రమేష్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

ఐటీడీఏ పీవో వరుణ్‌రెడ్డికి సన్మానం

ఇంద్రవెల్లి: ఉట్నూర్ ఐటీడీఏ పీవోగా విధులు నిర్వహించి నిర్మల్ కలెక్టర్‌గా ప్రమోషన్ పొందిన వరుణ్‌రెడ్డిని బుధవారం ఇంద్రవెల్లి జెడ్పీటీసీ ఆర్క పుష్పలత ఘనంగా సన్మానించారు. ఆయన చేసిన సేవలు, అభివృద్ధి పనులను గుర్తుచేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఆర్క ఖమ్ము, ముండే రాజేశ్వర్, ఆరెల్లి రాజలింగు, మరప రాజు పాల్గొన్నారు.

బాలకేంద్రం చిన్నారులకు సన్మానం

ఆదిలాబాద్: ఇటీవల మహారాష్ట్రలో జరిగిన జాతీయ స్థాయి నృత్య పోటీల్లో ప్రతిభ కనబర్చిన బాలకేంద్రం చిన్నారులను బాల కేంద్రం తల్లిదండ్రుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఇందులో సంఘం అధ్యక్షుడు గడ్డం రవీందర్, బాల కేంద్రం పర్యవేక్షకులు మిట్టు రవి, గజానంద్ పాల్గొన్నారు.

అగ్నిపథ్‌కు ఎంపికైన యువకుడికి సన్మానం

తాంసి: అగ్నిపథ్‌లో భాగంగా అగ్నివీర్ ఉద్యోగానికి ఎంపికైన తాంసి గ్రామానికి చెందిన చౌదరి శ్రీకాంత్‌ను గ్రామస్తులు సన్మానించారు. బుధవారం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అగ్నివీర్‌గా ఉద్యోగం సాధించిన శ్రీకాంత్‌ను గ్రామపెద్దలు సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కృష్ణ, గోవర్ధన్, గంగారం పాల్గొన్నారు.

దేశ సేవ చేసే అవకాశం లభించడం అభినందనీయం

నేరడిగొండ: దేశ సేవ చేసేందుకు మండల యువకుడికి అవకాశం లభించడం అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర లెక్చరర్ల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ అన్నారు. మండలంలోని కొరటికల్(బి) గ్రామానికి చెందిన బర్దవల్ బంతిలాల్ ఇటీవలే అగ్నివీర్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. బుధవారం యువకుడిని ఘనంగా సన్మానించారు.

'కంటివెలుగు' ప్రారంభం

బోథ్: మండలంలోని కనుగుట్ట గ్రామంలో కంటివెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ శ్యామల రమేష్ బుధవారం ప్రారంభించారు. 18 సంవత్సరాలు పైబడిన వారు కంటిపరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యులు నవీన్‌రెడ్డి, ఉప సర్పంచ్ రమేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

రోడ్డు పరిశీలన

బోథ్: మండలంలోని వేంకటేశ్వర ఆలయం నుంచి అడెల్లి వరకు నిర్మిస్తున్న రోడ్డు పనులను ఎమ్మెల్యే తనయుడు విశ్వజిత్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రుక్మాన్‌సింగ్‌లు బుధవారం పరిశీలించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సంజీవ్ రెడ్డి, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు మేడిచెల్మ ప్రవీణ్, సోలంకి సత్యనారాయణ, శ్రీనివాస్, రమణ పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

తాంసి: భీంపూర్ మండల కేంద్రానికి చెందిన కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో చెక్కులు పంపిణీ చేశారు. భీంపూర్ గ్రామానికి చెందిన ఇద్దరికి డిప్యూటీ తహసీల్దార్ హరిదాస్, సర్పంచ్ లింబాజీ పంపిణీ చేశారు. వారి వెంట ఉపసర్పంచ్ రవీందర్, ఎంపీటీసీ పాండురంగ్ ఉన్నారు.

ఉపాధి పనులు ప్రారంభం

తాంసి: భీంపూర్ మండలంలోని మార్కగూడలో బుధవారం ఉపాధిహామీ పనులు ప్రారంభమయ్యాయి. సర్పంచ్ సునీత పనులను ప్రారంభించారు. మొదటి రోజు పంటచేన్లలో రాళ్లకట్టలు ఏర్పాటు చేసే పనులు చేపట్టారు. ఫీల్డ్‌అసిస్టెంట్ దత్తు పని కూలీల హాజరు వివరాలు నమోదు చేశారు.

అక్రమంగా మొరం తవ్వకాలు



నేరడిగొండ: మండలంలో యథేచ్ఛగా మొరం తవ్వకాలు సాగుతున్నాయి. బుధవారం మండలంలోని కుంటాల(కె) శివారు ప్రాంతంలో జేసీబీ సహాయంతో ట్రాక్టర్లలో మొరం నేరడిగొండ మండల కేంద్రానికి తరలిస్తున్నారు. అక్రమంగా తవ్వకాలు చేపడుతూ.. అందినకాడికి దండుకుంటున్నారు. ఈవిషయం అధికారులకు తెలిసినా.. పట్టించుకోవడం లేదని పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

భీష్మ ఏకాదశి వేడుకలు

ఆదిలాబాద్‌రూరల్: భీష్మ గంగాపుత్ర ఏకాదశి వేడుకలను బుధవారం జిల్లా కేంద్రంలోని గంగాపుత్ర శివాలయంలో గంగపుత్రులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో గంగాపుత్ర సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బొంపెల్లి భూమన్న, మ్యాకల అశోక్, రిటైర్డ్ డీఎస్పీ డోలి మొగిలి, గుడిపల్లి నగేష్, ఇండ్ల అశోక్, సునీల్, రాము, పల్లికొండ అరుణ్, మ్యాకల శంకర్, ఎల్లుల అశోక్, శీను, కృష్ణ, రాజన్న, వామన్, సంజీవ్, సురేష్, పోచ్చన్న పాల్గొన్నారు.